ప్రజాశక్తి

శుక్రవారం 15 మార్చి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



వినుకొండలో నిరసన



గుంటూరులో నిరసన



నరసరావుపేటలో నిరసన

ఢిల్లీ రైతు పోరాటానికి సంఘీభావ వెల్లువ

- చలో ఢిల్లీకి మద్దతుగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు
- పంటలకు మద్దతు ధరల చట్టం తేవాలని డిమాండ్
- రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం విడనాడాలన్న నాయకులు
- సమస్యలపై ఐక్యంగా నినదించిన కార్మిక, కర్షక సంఘాలు

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

ఢిల్లీ రైతు పోరాటానికి మద్దతుగా గురువారం గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాలతోపాటు మండల కేంద్రాల్లోనూ రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్ కుమార్ మద్దతు తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. గుంటూరు నిరసనలో ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, రైతుకూలీ సంఘం నాయకులు యు.నాగేశ్వరరావు, ఎఐకెయంఎస్ కార్యదర్శి వి.నరసింహారావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.శివాజీ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాల్యాద్రి, కె.ముత్యాలరావు, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ చిష్టి మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణ రైతుల మెడలకు ఉరితాడుగా మారుతుందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిలుపుదల చేయాలన్నారు. భూ హక్కు చట్టం 27/23న ఉపసంహరించుకోవాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితులు పూర్తి పునరావాసం, నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంట పంటల బీమా పథకం అమలు చేయాలని, కౌలు రైతులకే నష్టపరిహారాలు, బీమా సౌకర్యాలు, పంట రుణాలు ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి, పొగాకు, ఉద్యాన, వాణిజ్య, అపరాలు ▶ 2లో

మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీకి సంఘీభావం వెల్లువెత్తింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రైతులు, కార్మికులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శనలు చేశారు. మద్దతు ధరలను గ్యారెంటీ చేస్తు చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని నినదించారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండో విడతలో మరో నలుగురు

- 15 నియోజకవర్గాలకు టిడిపి అభ్యర్థుల ఖరారు
- ఆలపాటి రాజేంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్‌కు మొండిచేయి
- నర్సరావుపేట అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించి రెండో విడత విడుదల చేసిన జాబితాలో మరో నలుగురి పేర్లు ఖరారు చేశారు. వీరిలో గురజాల నుంచి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, గుంటూరు పశ్చిమ నుంచి డాక్టర్ పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు నుంచి నశీర్ అహ్మద్, పెదకూరపాడు నుంచి భాష్యం ప్రవీణ్‌కు అవకాశం కల్పించారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 17 స్థానాల్లో తెనాలి నుంచి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్నారు. మిగతా 16 స్థానాల్లో టిడిపి పోటీ చేస్తుంది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తున్నా జిల్లాలో బిజెపికి ఒక్క సీటు దక్కలేదు. గుంటూరు పశ్చిమపై పలువురు బిజెపి నాయకులు ఆశలు పెట్టుకున్నా ఫలించలేదు. గుంటూరు తూర్పు, పశ్చిమ స్థానాల్లో ఒకటి జనసేనకు కేటాయిస్తారని ఆ పార్టీ నాయకులు ఆశించినా వారికి నిరాశే మిగిలింది. టిడిపిలో సీనియర్లు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కొమ్మాలపాటి శ్రీధర్, కోవెలమూడి రవీంద్రకు ఎక్కడా స్థానం కల్పించలేదు. తనకే పెదకూరపాడు సీటు వస్తుందని భావించిన కొమ్మాలపాటి శ్రీధర్ అవకాశం ▶ 2లో



వై.శ్రీనివాసరావు గురజాల



నశీర్ అహ్మద్ గుంటూరు తూర్పు



భాష్యం ప్రవీణ్ పెదకూరపాడు



పిడుగురాళ్ల మాధవి గుంటూరు పశ్చిమ

విచ్ఛిన్నకర సిఎఎను నిలిపివేయండి : సిపిఎం

6లో

18 నుండి ఒంటిపూట బడులు

ప్రజాశక్తి-గుంటూరు



పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 18 నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకూ ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని 12.30 తర్వాత అందించాలని ఆదేశించారు. 1-9 తరగతులకు నిర్వహించే యస్‌ఎ-2 పరీక్షలు గతంలో ప్రకటించిన షెడ్యూలు ప్రకారమే నిర్వహించాలని, ప్రధానోపాధ్యాయులు, తరగతుల్ని ఖాళీ ప్రదేశాల్లోగానీ, చెట్లకిందగానీ నిర్వహించకూడదని స్పష్టం చేశారు. 10వ తరగతి పరీక్షలు జరిగే పరీక్షా కేంద్రాల్లో 1-9 తరగతుల విద్యార్థులకు సెలవు ప్రకటించాలని, ఎటువంటి తరగతులూ నిర్వహించకూడదని, 18 నుండి ఏప్రిల్ 23 మధ్య కాలంలో అందుబాటులో ఉన్న సెలవు దినాల్లో ఈ పాఠశాలలు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శుక్రవారం సాయంత్రం) : 6.23

సహరీ (శనివారం ఉదయం) : 4.59



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న రెక్టార్ వరప్రసాద్ మూర్తి

ఫార్మసీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

'కరెంటు డ్రగ్ డెలివరీ టెక్నాలజీస్ ఇన్నోవేషన్స్ అండ్ అప్లికేషన్స్' అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో రెండ్రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి రెక్టర్ పి.వరప్రసాద్ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కరోనా ప్రళయం సృష్టించిన రోజుల్లో మానవాళికి సేవలందించిన యువ ఫార్మసిస్టుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ఔషధాల తయారీలో ఫార్మసిస్టులు చేస్తున్న కృషి సమాజాభివద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వివి. రామకుమార్ 'ఇంక్రీజింగ్ బర్డెన్ ఆఫ్ డయాబెటిస్' అంశంపై మాట్లాడారు. విజయవాడలోని లైరా ఫార్మాస్యూటికల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ జనరల్ మేనేజర్ అల్లూరి కృష్ణంరాజు నోవల్ డ్రగ్ డెలివరీ అండ్ డయాగ్నస్టిక్స్ అప్రోచ్ ఇన్ క్యాన్సర్ థెరపీ అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రమీలరాణి, ఫార్మసీ కోర్సుల బిఒఎస్ చైర్మన్ ఎస్.విద్యాధర, ఏపీటిఐ ప్రెసిడెంట్ కె.వెంకటరమణ మాట్లాడారు.



పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గురువారం లబ్ధిదారులకు వైయస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని ఆత్మకూరులో ని జగనన్న కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, మాజీ శాసనసభ్యులు కాండ్రు కమల, మంగళగిరి తహశీల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



అదనపు గదిని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

మండల ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండల పరిషత్ ఆవరణలో రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు గది జిల్లా మండల పరిషత్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, జడ్పిటిసి పదముత్తం చిట్టిబాబు, ఎంపీటీసీలు,సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు.

నరసరావుపేట పట్టణంలోని 15,17 వార్డులలో గురువారం ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి పర్యటించారు. వార్డులో అర్హులైన 230 మంది లబ్ది దారులకు ఇళ్ళ పట్టాలను అందజేశారు. నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ లోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 74 మంది లబ్ధిదారులకు రూ.63. 48 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.



ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంటున్న షేక్ రయ్యాన్


జాతీయ స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ పోటీలకు జై భారత్ విద్యార్థి ప్రాజెక్టు

ప్రజాశక్తి - క్రోసూరు

జాతీయ స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ పోటీలకు మండల కేంద్రమైన క్రోసూరులోని జైభారత్ స్కూల్ విద్యార్థి ప్రాజెక్టు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ తిప్పిరెడ్డి జైనేంద్రరెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 11, 12, 13 తేదీల్లో చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి షేక్ రయ్యాన్ హాజరయ్యారని తెలిపారు. మొత్తం 240 ప్రాజెక్టుల్లో 24 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేశారని చెప్పారు. రయ్యాన్ రూపొందించిన వరి పైరులో కలుపు నిర్మూలించేందుకు ఇంధనమేమీ సౌరశక్తితో తయారు చేసిన యంత్రం నమూనా కూడా ఎంపికైన ప్రాజెక్టుల్లో ఒకటని తెలిపారు. ఏప్రిల్ లేదా మేలో న్యూఢిల్లీలో రయ్యాన్ తన ప్రాజెక్టును ప్రదర్శించనున్నట్లు చెప్పారు. విద్యార్థితోపాటు గైడ్‌గా వ్యవహరిస్తున్న షేక్ ఖదీర్ ను జైనేంద్రరెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మంత్రి విడదల రజని గురువారం ఆవిష్కరించారు. సభకు జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థ ఎదుట ఛైర్మన్ బత్తుల దేవానంద్ అధ్యక్షత వహించారు. మంత్రి రజనీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆధ్యుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఉచిత విద్యుత్,ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ,108 వంటి పథకాలకు 2004 నుంచి 2009 వరకు వైఎస్ ఎంతో సమర్ధవంతంగా అమలు చేశారని చెప్పారు. ఇదే స్ఫూర్తితో గత 20 ఏళ్లుగా పథకాలు కొనసాగించినా 2019 నుంచి వైఎస్‌జగన్ ఈ పథకాలకు మరిన్ని జతచేసి అన్ని తరగతుల ప్రజలకు మేలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి ధర్, మేయర్ కావటి మనోహర్ నాయుడు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సుబ్బరత్తమ్మ, బందా రవీంద్రనాథ్, తిరుమలశెట్టి నరసింహారావు, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), అంబేద్కర్, వంశి, అచ్చాల వెంకటరెడ్డి, వలి వీరారెడ్డి, గురవయ్య, మార్కెట్ బాబు, బోడపాటి కిషోర్, రమ్య, పూనూరి నాగేశ్వరరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నిడుబ్రోలు సొసైటీ అభివృద్ధికి కృషి చేసా



ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నిడుబ్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో గురువారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, పొన్నూరు మాజీ శాసనసభ్యులు చిట్టినేని వెంకట్రావు చిత్రపటాలకు పలువురు వైసిపి నాయకులు, పొన్నూరు వైసిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన పాలకవర్గ చైర్‌పర్సన్‌గా రావిపాటి మురళీకృష్ణ , పాలకవర్గ సభ్యులుగా కొండముది కమలాకర్ రావు,షేక్ సైదాలను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణం స్వీకారం చేయిం చారు. అనంతరం అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ 2023లో రూ.45 కోట్లు రుణాలు ఇచ్చిన నిడుబ్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రాబోయే కాలంలో సహకార సంఘాలు అభివృద్ధిలో పరుగులెత్తేలా అడుగులు ముందుకు వేస్తానని చెప్పారు. కార్యక్రమంలో షేర్ నాజర్, నన్నపనేని అంకినీడు చౌదరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఈవో సుధాకర్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

అనిలా కుమారికి సన్మానం

పొన్నూరు పట్టణ వైసిపి సీనియర్ నాయకురాలు మూకిరి అనిలకుమారి గుంటూరు జిల్లా వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిలా కుమారిని గురువారం పొన్నూరు నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సన్మానించారు.

పఠాన్‌బాబు ఖాన్‌కు పరామర్శ

కొంతకాలంగా అస్వస్థతకు గురై బాధపడుతున్న పట్టణ వైసిపి మాజీ అధ్యక్షుడు పఠాన్ బాబు ఖాన్‌ను అంబటి మురళీకృష్ణ పరామర్శించారు. పొన్నూరు పట్నంలో 4వ వార్డు లోని మార్కెట్ దగ్గర నివాసంలో వైద్య పరీక్షలు పొందుతూ. వైసిపి మాజీ పట్టణ అధ్యక్షులు పటాన్ బాబు ఖాన్ అస్వస్థకు గురయ్యారు. నేపథ్యంలో ఆయన గృహాన్ని పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సందర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఇసుక అక్రమ తవ్వకాల్లో కోట్లు లూటీ



ప్రజాశక్తి-కొల్లిపర: తనకు ఓటేసి గెలిపిస్తే.. రాబోయే ముప్పై సంవత్సరాలు ప్రజలతోనే ఉండి, అభివృద్ధి చేసి చూపెడతానని గుంటూరు తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం కొల్లిపరపాల కేంద్రంకళ్యాణ మండపంలో జరిగిన జనసేన-టిడిపి-బిజెపి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరుల దోపిడీ జరుగుతుందని ఇసుక అక్రమ తవ్వకాల్లో వైసీపీ నాయకులు కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. జనసేన తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే అంతర్గత రోడ్లు రహదారులు అభివృద్ధి చేస్తానన్నారు. కొలిపర మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపుతానని భరోసా ఇచ్చారు. అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక గుట్టలను పరిశీలించారు.



ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం ఆవరణలో గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వినుకొండ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాలలో సమానత్వాన్ని సాధించడానికి వివక్షతను రూపుమాపడానికి సాధికారతను సాధించడానికి గుర్తుగా జరుపుకుంటున్నామన్నారు.



నాట్యశాస్త్రంపై వర్సిటీలో ఉపన్యాసం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం స్కూల్ ఆఫ్ పర్ఫామెన్స్ అండ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో గురువారం నాట్య శాస్త్రం రసా థియరీ అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం జర్నలిజం విభాగాధిపతి, ఫైన్ ఆర్ట్స్ కోర్సుల పీఠాధిపతి డాక్టర్ జి.అనిత అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ పి.రాజశేఖర్ నాట్య శాస్త్రం ప్రాముఖ్యతపై మాట్లాడారు. రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద మూర్తి కీలకోపన్యాసం చేస్తూ నాట్య శాస్త్ర ఆవిర్భావ వికాసాలు వివిధ అంశాలను వివరించారు. పర్ఫామెన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ హానరరి ప్రొఫెసర్ డాక్టర్ మంజుల, పావని, శతకీర్తి, డాక్టర్ ఎల్.వి నాగభూషణరావు, డాక్టర్ మధు బాబు, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఢిల్లీ రైతు పోరాటానికి సంఘీభావ వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన అన్ని పంటలు మద్దతు ధరలు కల్పించాలని, మిచౌంగ్ తుపాను నష్టపరిహారాలు వెంటనే ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రూ.రెండు లక్షల కోట్లు కేటాయించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అమరావతి రాజధానిగా కొనసాగిస్తూ భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపేయాలన్నారు. ఆయా డిమాండ్లను అమలు చేయకుంటే రెండో దశ ఢిల్లీ రైతు ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కె.రంగారెడ్డి, అరుణ్, చైతన్య, నికల్సన్, షేక్ బాషా, కె.నాగేశ్వరరావు, షేక్ ఖాసిం, శేఖర్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, దీంతో రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి పోరాడుతున్నారని చెప్పారు. బిజెపి పాలనలో రైతులు, కార్మికులు బతకలేని స్థితి ఏర్పడిందని, అన్యాయమైన విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులపై దారుణ నిర్బంధానికి బిజెపి ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. హర్యానాలో బిజెపి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో యువరైతు మరణించాడని గుర్తు చేశారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపిని రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు ఎందుకు ప్రశ్నించవని నిలదీశారు. ఈ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో జనం బుద్ధి చెబుతాం న్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కేం ద్రం తెచ్చిన సిఎఎను అమలు చేయ బోమని కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు చెబుతున్నా రాష్ట్రంలోని అధి .కార పక్షం, ప్రధాన ప్రతిపక్షం ఎందుకు మౌనంగా ఉన్నాయో చెప్పాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కృష్ణ, సిఐటియు నాయకులు జి.మల్లీశ్వరి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, ఎఐటియుసి నాయకులు కె.రాంబాబు, యు.రంగయ్య, కోటా నాయక్ పాల్గొన్నారు.

రెండో విడతలో మరో నలుగురు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. నారా లోకేష్ తన అనుచరుడిగా కొమ్మాలపాటికి అవకాశం కల్పించారనే ప్రచారం ఉంది. మరోవైపు నరసరావుపేట అభ్యర్థి ఎంపికపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి అవకాశం ఇవ్వాలని నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవ రాయులు కోరినా అధిష్టానం స్పష్టతివ్వలేదు. నర్సరావుపేట లోక్‌సభకు వైసిపి నుంచి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఎంపిక చేయడంతో పల్నాడు జిల్లాలో ఒక్క అసెంబ్లీ స్థానమైనా యాదవ సామాజిక తరగతికి ఇవ్వాలని లావు శ్రీకృష్ణదేవ రాయులు పట్టుబడుతున్నారు. ఈ అంశంపై శ్రీకృష్ణదేవరాయులుతో జంగా గురువారం ఉదయం సమావేశమయ్యారు. అయితే ఆరేళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న టిడిపి నర్సరావుపేట ఇన్‌ఛార్జి అరవిందబాబుకు అవకాశం ఇవ్వకపోతే పార్టీలో క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళతాయనే భావనతో ఈ సీటు పెండింగ్‌లో పెట్టారు. ఈ సీటును బిసిలకే ఇవ్వాలని దాదాపుగా నిర్ణయం తీసుకున్నా ఎవరికి కేటాయిస్తారన్నదీ స్పష్టత రాలేదు. వైసిపి ఇప్పటికే నలుగురు మహిళలకు అవకాశం ఇవ్వగా టిడిపి అనివార్యంగా గుంటూరు పశ్చిమ నుంచి మాధవిని ఎంపిక చేసింది.

అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో అసెంబ్లీ స్థానాల్లో వైసిపి ముగ్గురు కాపులకు అవకాశం ఇవ్వగా టిడిపి సత్తెనపల్లి ఒక్కటే కేటాయించింది. గుంటూరు లోక్‌సభకు వైసిపి నుంచి కిలారి రోశయ్యను ఎంపిక చేయడంతో కాపుల్లో అసంతృప్తి ఏర్పడింది.

గ్రూప్-1పరీక్షలపై సిబిఐతో విచారణ జరపాలి

టిడిపి నేత కడియాల లలిత్ సాగర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి జగన్ తీరని ద్రోహం చేశారని టిడిపి నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ విమర్శించారు. నరసరావుపేటలోని టిడిపి పార్ల మెంట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో భారీ కుంభకోణం జరిగిందన్న నిరుద్యోగ జేఏసీ,విద్యార్థి సంఘాల ఆరో పణల నేపథ్యంలో సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్స్ దొంగతనాలు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ శాఖ ఇఇ హరిబాబు





మాట్లాడుతున్న ఇఇ హరిబాబు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు పెరుగుతున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ హరి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 70 దొంగతనాలు జరిగినట్లు తెలిపారు. దీని వలన రైతాం గానికి, విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం ఉంటుందన్నారు. రైతాంగానికి చేలో ఉన్న పంటకు సరైన సమయంలో నీరు అందించలేక పంట నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ శాఖకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు లాంటి వ్యయం ద్వారా నష్టం వాటిల్లు తుందన్నారు. అన్ని గ్రామాలలో వ్యవసాయ మోటార్లు ఉన్న రైతులు ఐక్యతగా ఉం టూ గస్తీ నిర్వహణ ద్వారా సదరు దొంగలను పట్టుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ దొంగలను పట్టుకునేందుకు అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారి రామిరెడ్డి పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు అపహరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాల, నగదు దోచుకుపోయిన సంఘటన సత్తెనపల్లి మండలం మురళీనగర్‌లో గురువారం జరి గింది. మురళీ నగర్ కు చెందిన షేక్ నాగుల్ మీరా ఎసి మెకానిక్‌గా వ ని చే స్తు న్నా డు. బుధవారం తన కుటుంబంతో కలిసి మేడికొండూరు మండలం పేరేచర్లలో జరుగుతున్న శుభకార్యానికి వెళ్ళారు. తిరిగి గురువారం ఉదయం ఇంటికి వచ్చే సరికి బీరువా తాళాలు పగలుగొట్టి దాని తెరిచి వుంచటం గమనించారు. బాధితులు ఈ మేరకు రూరల్ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుంటూరు నుండి క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. 10 శవర్ల బంగారు ఆభరణాలు, 35 వేలు నగదు అపహరణకు గురైనట్లు బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	1,36,004
మిర్చి ఎగుమతి	:	1,27,998
మిర్చి నిల్వ	:	93,750

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 19,000
నెం.5	10,500 - 19,000
273	13,000 - 14,500
341	10,000 - 19,000
4884	11,000 - 15,800
సూపర్ 10	15,500 - 15,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 21,000
బడిగి	10,000 - 19,800
దేవనూరు డీలక్స్	10,000 - 18,000
తాలుకాయలు	5,000 - 12,500

గౌతమ బుద్ధ రోడ్డు పై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న కొండలరావు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరంలోని గౌతమ బుద్ధ రోడ్డు పై ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు .ప్రజల ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి గౌతమ బుద్ధ రోడ్డును విస్తరణ చేయించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అయితే, ప్రజల భద్రతను మరవటం బాధా కరమన్నారు. రోడ్డు విస్తరణ తర్వాత జరిగిన ప్రమాదాల్లో పలువురు. మృతి చెందగా, మరి కొందరు గాయపడ్డారని తెలిపారు. ప్రధాన కూడళ్ళ లో స్టాప్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని, ఆల్ఫా హోటల్, ఎర్ర చెరువు కూడలి, ఆర్టీసీ డిపో రోడ్డు, తెనాలి రోడ్డు, అంబేద్కర్ సెంటర్ ప్రాంతాల్లో స్టాప్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకొని, రాక పోకల సమయంలో ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. సిగ్నల్ లైట్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని తెలి పారు. అధికారులు దష్టి పెట్టి స్టాప్ బోర్డులు, సిగ్నల్ లైట్లు వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే చొరవ తీసు కుని ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాల న్నారు.

గారపాడు లో పోలీస్ కవాత్

ప్రజాశక్తి- పెదకూరపాడు

మండలంలోని గారపాడు, హుస్సేనగరం గ్రామంలో గురువారం కేంద్ర పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు. పెదకూరపాడు మండల ఎస్సై వెంకట్రావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో చేపట్టారు.

ఘనంగా జెడ్‌పిహెచ్‌ఎస్ వార్షికోత్సవం



ప్రజాశక్తి - చేబ్రోలు

నారా కోడూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వార్షికోత్సవం, పాఠశాల జాతీయ స్థాయి క్రీడాకారులకు అభినందన కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. 52 వార్షికోత్సవ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు తొలుత మాట్లాడుతూ నారాకోడూరు పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు గ్రామస్తుల సహకారం తో పాంశాల అభివృద్ధి చెందిందని అన్నారు. తెలిపారు. అనంతరం ఎంఈఓ ఎ వి హెచ్ ప్రసాద్, ఎంఈఓ సుబ్బారావు మాట్లాడారు. క్రీడల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, విద్యార్థులకు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. సరోజిని కోటి పద్మ ఏ శ్రీనివాసరావు ఉపాధ్యాయుల దర్శకత్వంలో ప్రదర్శించిన రక్తదానం నాటిక ,నృత్య ప్రదర్శన, గేయాల ఆలాపాన అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, బి. వెంకటేశ్వరరావు. శ్రీనివాసరావు రావు నాగేశ్వరరావు, గౌరీ, కోటి,పద్మ ,సరోజిని పాల్గొ న్నారు.

టవర్ నిర్మాణ పనులు నిలిపివేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజావాసాల మధ్య సెల్ఫోన్ టవర్ నిర్మాణం ప్రజా ఆరోగ్యానికి ప్రమాదమని, వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని పట్టణంలోని 28వ వార్డు సాధవమ్మ హాస్టల్ వీది లోని మహిళలు ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 28 వార్డులోని సాధువమ్మ హాస్టల్ వీధి లో కొత్త సతీష్ ఆరు నెలల క్రితం స్థలం కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపట్టారని, నిర్మాణం కూడా పూర్తి కాకుండానే ఎయిర్టెల్ 5జి నెట్వర్క్ సెల్ ఫోన్ టవర్ నిర్మాణం మొదలు పెటారని చెప్పారు. దాని నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ సత్తెనపల్లి రెవెన్యూ అధికారి, మున్సిపల్ కమిషనర్, మండల రెవెన్యూ అధికారికి గురువారం అర్జీలు అందజేశారు.

శ్రీధర్‌ను కలిసిన ప్రవీణ్



ప్రజాశక్తి-పెదకూరపాడు

మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను పెదకూరపాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గురువారం కలిశారు. శ్రీధర్ నివాసానికి గురువారం వెళ్లిన ప్రవీణ్, సహకరించాలని కోరినట్లు తెలిసింది. పెదకూరపాడు మండ లంలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు మౌనం దాల్చారు.

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

CC No.82/2018

Between:
Sri Shaik Adam Vali, ...Complainant
Vs
Sri Tedla Ravindra Nadh, ...Accused
To

ప్రతివాది:
Sri Tedla Ravindra Nadh,
S/o Chandra Sekhara Rao, R/o
Door No.11-6-1-107, Navodaya Nagar,
Narasaraopet Town & Mandal,

Palnadu District, (Old Guntur District)

నిందితుడైన వ్యక్తి హాజరు కోరుతూ ప్రకటన
సెక్షన్ 82 Cr.P.C చూడండి

నిందితుడు అయిన వ్యక్తి తెడ్ల రవీంద్ర నాథ్, తండ్రి చంద్ర శేఖర రావు, నివాసము డోర్ నెంబరు 11-6-1/107, నవోదయ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పైన మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో NI act చట్టంలోని సెక్షన్ 138 క్రింద CC No.88/2018, ప్రకారం నమోదు అయిన కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా పాల్పడినట్లు అనుమానించబడ్డారని) నా సమక్షంలో ఫిర్యాదు చేయబడింది మరియు సదరు నిందితుడైన తెడ్ల రవీంద్ర నాథ్ ఆచూకీ తెలియనందున అరెస్టు వారెంటు జారీ చేయబడింది మరియు అది తిరిగి వచ్చినందున సదరు నిందితుడు తెడ్ల రవీంద్ర నాథ్ పరారీలో ఉన్నారని (లేదా సదరు వారెంటు సర్వీసు అందుకోకుండా తనకు తాను దాగి ఉన్నారని) నా సంతృప్తి మేరకు తెలియపరచడమైనది. మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో NI act చట్టంలోని సెక్షన్ 138 క్రింద CC No.88/2018, ప్రకారం నమోదు అయిన కేసులో నిందితుడు అయిన తెడ్ల రవీంద్ర నాథ్ సదరు ఫిర్యాదుకు సంబంధించి జవాబు చెప్పేందుకు ఈ కోర్టు సమక్షంలో 15-04-2024న లేదా అలోగా హాజరు కావాలని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

ఉత్తర్వు ద్వారా
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
స్థలం:-నరసరావుపేట **చిలకలూరిపేట**
తేదీ:15-03-2024.

మండల ప్రజా పరిషత్, మేడికొండూరు

టెండరు నోటీసు నెం : 01/ఏఓ/2024, **తేది : 15-3-2024**

మేడికొండూరు మండల ప్రజా పరిషత్ సాధారణ నిధులతో ఈ దిగువ చూపబడిన పని చేయుటకు రిజిష్టర్ అయిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు నియమ నిబంధనలకు మరియు ఇతర వివరములకు ఈ దిగువ సంతకం దారుని కార్యాలయపు పనివేళల యందు సంప్రదించగలరు.

మొత్తము పనులు : 1 **పనుల అంచనా విలువ : రూ. 6.00 లక్షలు**

టెండరు షెడ్యూల్ కొరకు దరఖాస్తు స్వీకరించు తేది	:	14-3-2024
సీల్డు టెండర్లు షెడ్యూల్ స్వీకరించు తేది	:	22-3-2024
సీల్డు టెండర్లు తెరచు తేది	:	22-3-2024

ఇట్లు
సం/- కె.ప్రభాకరరావు,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండలప్రజా పరిషత్, మేడికొండూరు.

వేలం ప్రకటన

THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. 29/2023 in O.S. 485/2020

Between:
Godavarthi Bhaskar Rao,
S/o. Rama Koteswara Rao, Tenali..DHR
And
Ganji Naveen Krishna,
S/o. Nageswara Rao, Tenali ...JDR

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తము జె.డి.ఆర్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 08-04-2024న ఉ॥గం॥ 10-00 ని॥ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొన వచ్చును.

Schedule:

Schedule property situated Guntur District, Tenali Sub-registrar, Tenali Municipality, within the Municipal survey 12th ward 8th block, T.S.No : 496/1,496/3, 496/4, 496/5, 496/6, 496/7, 498/1 within the boundaries. East: Agutu Sivamma's Property haddu, 69 ft., South: Chatu Rajeswari's Property haddu 31.9 ft., West: Gaddipati Samrajayam's Property haddu, 71 ft, North: Municipality Bazar haddu 63 Ft. Within the above boundaries an extent of sq 242 Yds. equal to 202.74 mts, within the boundaries built ground floor R.C.C daba 1451 sq.ft., first floor built 1451sq.ft., second floor built 1451sq.ft., third floor built 1451sq. ft. within all floors latrine and bath rooms and electric meters No's 38783, 47431, 47430, 42181, 42182, 42180, 47428, 47429 and meter deposits and electric fittings within the building door No: 4-30-1/1, and municipal assessment no: 1028024500 RCC third floors daba house with in ½ undivided share.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

DHR Value Rs. 25,00,000/-
Amina Value Rs. 50,00,000/-
Sale Date: 08-04-2024
F. Hg:. 15-04-2024.

నోట్ - 1: ఇ.సి. దాఖలా 80/229 కాలము ప్రకారము గంజి శివ పార్వతి గారి ద్వారా జె.డి.ఆర్.కి మరియు గంజి నరేన్ కృష్ణకు గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా డాక్యుమెంట్ నెం. 1899/ 2015 SRO WEST TENALI. Dt: 16-6-2015గా సంక్రమించినది.

2: ఇ.సి. దాఖలా 7/229 కాలము ప్రకారము జె.డి.ఆర్. మరియు గంజి నవీన్ కృష్ణ కలసి ది. 05-05-2023వ తేదిన డాక్యుమెంట్ నెం.2700/ 2023 గా SRO TENALI. Hero Fin Corp. Ltd., Begampet, Hyderabad, వారికి డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ చేసి యున్నారు.

3: శ్రీకోర్టువారు ది. 11-12-2020న జప్తుచేసి యున్నారు. కాబట్టి సదరు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ నకు లోబడి వుండనవసరం లేదు.

T.Padmavathi, DHR Advocate, Tenali.

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P.No.104/2023 in O.S. No.106/2023

Between:
Chunduru Uma Maheswara Rao....DHR
And
Bodinapalli Satya Sreedhar ...JDR

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తము జె.డి.ఆర్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 08-04-2024న ఉ॥ గం॥ 10-00 ని॥ల లగాయతు వేలం వేయబడును. కావలసినవారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొన వచ్చును.

Schedule-A

Property situated Guntur Dt., Tenali Sub-Registrar, Tenali Mandal, Tenali Municipality area, D.No:501/1, Plot No.10,11,12.: within the boundaries. East: Plot No.7 and 9 site haddu 183- 6Ft., South: Vemuru Seshagiri site haddu 230Ft., West: Plot No.13 site haddu 183.6Ft., North: 40Ft. wide road haddu 230Ft. Within the above boundaries an extent of 4689-44Sq. Yds. undivided share 45- 43Sq. Yds. equeal to 37-99Sq.Mts. All easement rights nearest door No.27-4-4. Document No.3731/2017 Tenali SRO.

Schedule-B:

TENALI(U)/BURRIPALEM ROAD ALL W-B: 27-4 SURVEY: 501/1 PLOT: 10 11 12 HOUSE: 27-4-4 APART-MENT: SRINI-VASAM HILLS BLOCK No.1 FLAT:209 EXTENT: 45.435Sq. Yds BUILT: 1165Sq. FT Boundires: [N]: OPEN TO SKY [S]: OPEN TO SKY, [E]: COMMON CORRI-DOR, STEPS [W]:OPEN TO SKY Within the above boundaries an extent of 4689-44Sq. Yds. undivided share 45-43 Sq. Yds equeal to 37-99Sq. Mts. All easement rights nearest door No. 27-4-4 Including with car parking 100 feet's. Document No. 3731/2017 Tenali SRO.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

DHR. Value Rs.15,00,000/-
Amina Value Rs. 25,00,000/-
Sale Date. 08-04-2024.
ఫర్దర్ హియరింగ్ ది. 15-04-2024.

నోట్ - 1: ఇ.సి. దాఖలా 178/344 and 179/344 కాలము ప్రకారము 1) మద్ది రాజేంద్ర, 2)రావి భగత్ దత్, 3)రావి ప్రవాస్ దత్, 4) తుమ్మల వినోద్ కుమార్, 5) సన్ సిటీ కన్ స్ట్రక్షన్, తెనాలి ద్వారా జె.డి.ఆర్.కి సేల్ దస్తావేజు నెం: 3731/2017 గా యస్. ఆర్. ఓ. తెనాలి ది. 12-09-2017 గా సంక్రమించినది.

2. ఇ.సి. దాఖలా 172/344 and 173/344 కాలము ప్రకారము 1) మద్ది రాజేంద్ర, 2)రావి భగత్ దత్, 3)రావి ప్రవాస్ దత్, 4) తుమ్మల వినోద్ కుమార్, 5) సన్ సిటీ కన్ స్ట్రక్షన్, తెనాలి ద్వారా:4937/2017. యస్.ఆర్.ఓ. తెనాలి ది. 12-12-2017నగా సవరణ దస్తావేజులో నెల కూడా సవరణ చేసియున్నారు.

3) శ్రీ కోర్టువారుI.A.No:224/2023
Date:25-02- 2023న జప్తు చేసియున్నారు.

M.Surendra Babu, Advocate, Guntur



కార్ల్ మార్క్స్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గద్దె చలమయ్య తదితరులు

కార్ల్ మార్క్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మార్క్సిస్టు సిద్ధాంత కర్త, మానవళి విముక్తి మార్గదర్శకులు కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సభకు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ మార్క్స్ గొప్పతనాన్ని, మానవ సమాజానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. మార్క్స్ చనిపోయినప్పుడు ఫెడరిక్ ఏంగెల్స్ చేసిన ప్రశంగాన్ని వివరించారు. వర్గ పోరాటామే సమాజ మనుగడకు చోదక శక్తిగా పని చేస్తుందని, మార్క్స్ అందించిన ఈ సిద్ధాంతం అజరామరమని అన్నారు. సమాజంలో నెలకొన్న అనేక అసమానతలకు అణిచివేతలకు, దురాచారాలకు మూలం దోపిడీ అని, శ్రమ దోపిడీ లేని సమాజం కోసం మార్క్స్ సిద్ధాంత బాటలో పయనిద్దామని చెప్పారు. తొలుత మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు వి.వి.శివనాగరాణి, జి.రజనీ, రాజకుమార్, ఎ.వెంకటనారాయణ, ఎం.నరసింహారావు, బి.వెంకటేశ్వర్లు, బి.రామారావు, భగత్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామంలో సిపిఎం కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. అసమానతలకు, అణిచివేతలకు, దురాచారాలకు మూలం శ్రమ దోపిడీ అని, దాన్ని నిర్మూలించాలంటే వర్గ పోరాటామే మార్గమనే సిద్ధాంతాన్ని మానవాళికి కార్ల్ మార్క్స్ అందించారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలోని 12వ వార్డులో 544 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే సాధ్యమైందన్నారు. గతంలో కోర్టు వివాదంలో నిలిచిన, ఈ మధ్య కాలంలో కొత్తగా అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందించి వారి కళ్ళల్లో ఆనందం చూశానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంళ్ల నిర్మాణం చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్యక్రమకంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు





చలో ఢిల్లీకి మద్దతుగా ప్రదర్శనలు

చలో ఢిల్లీకి మద్దతుగా పల్నాడు జిల్లాలో పలు చోట్ల రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. గతంలో ఢీల్లీ ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని కారంపూడి రోడ్డులో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యసాయం నుండి రైతులను దూరం చేయాలని చూస్తోందని, ఆ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టాలనుకుంటోందని అన్నారు. అందుకే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమానికి తలొగ్గిన కేంద్రం పలు హామీలిచ్చిన వాటిని విస్మరించిందని విమర్శించారు. కార్మికవర్గంపైనా కేంద్రం దాడికి పూనుకుందని, నాలుగు లేబర్ కోడ్‌లు అందుకు నిదర్శనమని చెప్పారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్థి పలకాలని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ రుణాలు రద్దు చేయాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని కోరారు. చుక్కల భూములు అన్నిటికి పట్టాలు ఇవ్వాలన్నారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకం పెట్టాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారం బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతానికి జీవనాధారమైన వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ఎ.మారుతి వరప్రసాద్, బి.వెంకటేశ్వరరావు, కె.హనుమంత రెడ్డి, యు.రాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రధాని మోడీ దేశ సంపద మొత్తాన్ని అదాని, అంబానీలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించకుంటే దేశాన్ని, వ్యవసాయాన్ని మరింత నాశనం చేస్తుందని అన్నారు. నిరసనలో వివిధ సంఘాల నాయకులు టి.బాబురావు, డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, రాధాకృష్ణ, పి.వెంకటేశ్వర్లు, బి.శంకరరావు, ఎం.ప్రతాప్‌రెడ్డి, పి.రామారావు, శివపార్వతి, పి.భారతి, ఎం.రాధాకృష్ణ, బి.భగత్ సింగ్, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైన ముప్పాళ్లలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరలు సహా అన్ని రకాల నిత్యావసరాల ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం సామాన్యుల పొట్టగొడుతోందని మండిపడ్డారు.





నాయకులు జి.జాలయ్య, ఎం.వెంకటరెడ్డి, టి.అమరలింగేశ్వరరావు, కె.సాంబశివరావు, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, ఐ.సత్యనారాయణరెడ్డి, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, టి.బ్రహ్మయ్య, టి.మస్తాన్‌రావు, డి.అప్పారావు, ఎన్.నాగేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా-కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమానికి కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించారు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దె చలమయ్య మాట్లాడుతూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని, మద్దతు ధరల చట్టం కోసం ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై పాశవిక నిర్బంధాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం సి2ప్లస్ 50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను దూరం చేసేలా పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్ల బిగుంపును, విద్యుత్ సవరణ చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని, ఏడాదిలో 200 పని దినాలు కల్పించడంతోపాటు రోజుకూలి రూ.600 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ మానుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎం.జగన్నాథరావు, జి.రజిని, డి.విమల, జె.రాజ్‌కుమార్, ఎం.నరసింహారావు, బి.వెంకటేశ్వర్లు, జై భగత్, బి.రామారావు, వెంకటనారాయణ, జగన్, వెంకటేశ్వర్లు, సుధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

చలో ఢిల్లీకి మద్దతుగా మండల కేంద్రమైన యడ్లపాడులో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రం నుండి జాతీయ రహదారి సెంటర్ వరకూ ప్రదర్శన సాగింది. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు జి.హరిబాబు, జె.శంకరరావు, ఎన్.తులశయ్య, కె.సత్యనారాయణ, వై.పుల్లయ్య, పి.సుబ్బారావు, కె.రామస్వామి, పి.సాంబశివరావు, ఎం.సీతారామయ్య, డి.శేషగిరిరావు, కె.రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక బ్యాంక్ సెంటర్ వద్ద రైతు, కార్మిక సంఘాలు నిరసన తెలిపాయి. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రమోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను తెచ్చిందని, మరోవైపు వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకే అప్పజెప్పడానికి కుట్ర పన్నిందని మండిపడ్డారు. ఎఐటియుసి నాయకులు జె.కృష్ణ నాయక్ మాట్లాడుతూ బిజెపి చర్యలను కార్మికులు, రైతులు క్షమించబోరని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీని ఓడిస్తారనిఅన్నారు. భారత్ బచావో నాయకులు కె.నవజ్యోతి సమస్య లపై ప్రజల దృష్టి పడకుండా మత రాజకీయాలతో జనం మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు బి.వెంకటేశ్వర్లు, ఎ.కోటి రెడ్డి, కె.సీతారామయ్య, నాగేశ్వరరావు, అప్పయ్య, రామకృష్ణ, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

సిపిఎం, సిటియు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన, అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులునాయక్ మాట్లాడుతూ రైతు వ్యతిరేకి మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో గద్దె దించేందుకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని రంగాల కార్మికుల కుటుంబాలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. సిటియు నాయకులు పి.అబ్రహంలింకన్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు నిధులు కేటయించి నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఆందోళనలో నాయకులు వై.సురేష్, పి.శ్రీను, జి.శ్రీను, కె.వెంకటరత్నం, రమణ, కోటేశ్వరి, నారాయణమ్మ, నాగేశ్వరి, పున్నమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.





మోడీ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన



తాడేపల్లిలో నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న రైతాంగ వ్యతిరేక విధానాలకు గురువారం తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో రైతు సంఘం, సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు 50 శాతం అదనపు ధర కేటాయించి చట్టం చేయాలని కోరారు. కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయడంతో పాటు రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల మెడకు ఉరితాడుగా మారే వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్‌మీటర్ల బిగింపును నిలుపుదల చేయడంతో పాటు విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలకు ఉపయోగకరంగా సమగ్ర పంట బీమా పథకం అమలు చేయాలన్నారు. ఆదివాసీల హక్కులు కాపాడటంతో పాటు అటవీ హక్కుల చట్టం సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టంను యధావిధిగా అమలు చేయాలన్నారు. సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణలు చేస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మోదుగుల శ్రీనివాసరెడ్డి, నాయకులు కె.కరుణాకరరావు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, సోలా ముత్యాలరావు, ఎం.దుర్గారావు, ఎస్‌కె బాష, కె.ప్రభాకర్, బిత్రా ప్రభుదా స్ రైతు సంఘం నాయకులు జి వెంకటేశ్వరా వు, సిహెచ్ వెంకటేశ్వర్లు సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి అబ్రహం సునీత కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాలలో

ప్రజాశక్తి దుగ్గిరాల : వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఢిల్లీలో జరిగే రైతు కార్మిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ మండల కేంద్రం దుగ్గిరాలలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమనీ అప్పారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని, గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల బారినపడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికులను అన్యాయం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి కార్మికులు వలస పోకుండ నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు ఉపాధ్యక్షుడు ఎం శివ రెడ్డి రైతు సంఘం కార్యదర్శి వై బ్రహ్మేశ్వరావు కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు బి అమ్మిరెడ్డి బి సుబ్బారావు సిహెచ్ పోతురాజు ఏ శ్రీనివాసరావు రమేష్ పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఢిల్లీ రైతు పోరాటానికి మద్దతుగా ఫిరంగిపురం మండలంలో రైతు సంఘం, కార్మిక సంఘాల, ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు ఉద్యమానికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ ంలో కార్మిక సంఘం నాయకులు చెందుల రామారావు శ్రవణ్ రాజేశ్వరరావు,



పెదనందిపాడులో

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు లోని పాత బస్టాండ్ సెంటర్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు కొత్త వెంకటశివరావు, దొప్పలపూడి రమేష్ బాబు ప్రసంగించారు కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు జంపని రామారావు నల్లమోతు రాజేంద్ర, సిఐటియు నాయకులు పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి



తెనాలిలో

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోరుతూ కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఢిల్లీ రాంలీలా మైదానంలో గురువారం చేపట్టిన నిరసనకు మద్దతుగా పట్టణంలో సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్ మాట్లాడుతూ కేరళ తరహా రుణవిమోచన చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ లోపభూయిష్టంగా ఉన్న భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని, డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి, మంగళిగిరి వెంకటేశ్వర్లు, సిహెచ్ శేషగిరిరావు, ఎం.సుభద్ర, పి.రమణమ్మ, బి.సుహాసిని, ఎం.సాంబశివరావు, యలమందయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : జాతీయ కిసాన్ మోర్చా చలో ఢిల్లీ పిలుపుమేరకు మద్దతుగా పెదకాకాని ఎన్టీఆర్ ధర్నా చౌక్ వద్ద సిఐటియు. ఏఐటీయూసీ మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావ నిరసన తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కిసాన్ మోర్చా చలో ఢిల్లీ పిలుపు మేరకు ఈరోజు నిరసన తెలియజేయడం జరుగుతుందనిఢిల్లీలో ఉద్యమ రైతులపై పోలీసులు చేసిన దాడిలో రైతు శుభ చరణ్ సింగ్ (24)ను కేంద్ర ప్రభుత్వం బలి తీసుకున్నదని శుభ శరణ్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని అతని మరణానికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతు ఉద్యమం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతులు కౌలురైతులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి అన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి సిహెచ్ విజయలక్ష్మి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు కోటిపల్లి సత్యనారాయణ జి రాజా రమేష్ బురదగుంట సాంబయ్య యు శివయ్య బి బాబురావు యు మల్లేశ్వరరావు పాల్గొన్నారు



పెదకాకానిలో

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిఎల్‌పిఒకు సంఘం నాయకుల వినతి



డిఎల్‌పిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు వై నేతాజీ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఫిరంగిపురం మండలంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న టెండర్ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని కోరుతూ ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గురువారం గుంటూరు డివిజనల్ పంచాయితీ అధికారి వి.వి.ఎం. లక్ష్మణరావుకు వినతిపత్రం అందచేశారు. గత తొమ్మిది నెలలుగా బకాయి ఉన్న జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 11వ తేదీ నుండి కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారని, ఈ కార్మికుల జీతాలు చెల్లింపుకు తగు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. డిఎల్‌పిఒ స్పందిస్తూ అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు సుదీర్ఘకాలం జీతాలు చెల్లించకపోవడం బాధాకరమని, జీతాల చెల్లింపునకు గల అవరోధాలను పరిశీలించి వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు తమ జీతాల కోసం పదేపదే పోరాటాలకు దిగాల్సి రావడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని జీతాల చెల్లింపు సమస్య పరిష్కరించాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలన్నారు. ఎనిమిదేళ్ల క్రితం వేతనాలు పెంచారని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిరంగిపురం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. ఫిరంగిపురం పంచాయతీ కార్మికుల పోరాటానికి మద్దతుగా నేడు జిల్లాలోని ఇతర గ్రామపంచాయతీలో కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.ఇబ్రహీం, సిహెచ్ రామారావు, పి. హానోకు, ఎన్ శ్రావణ్‌కుమార్ ఆర్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

4వ రోజుకు పంచాయతీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం రూరల్ : పంచాయతీ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని, నాలుగవ రోజు సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కోర్సు బాలయ్య, రాజేశ్వరరావు, అను క్, సిహెచ్ రామారావు, ఇబ్రహీం, వెంకటేశ్వరమ్మ, శ్రావణ్, సమీర్ పాల్గొన్నారు





ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

రాజధాని కార్మికులను తక్షణం ఆప్కాస్‌లోకి తీసుకోవాలి

ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీ, సచివాలయ కార్మికుల ఆందోళనకు సిఐటియు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి అన్నారు. సచివాలయం, అసెంబ్లీలో పనిచేసే కార్మికులు వారి న్యాయమైన డిమాండ్ల కొరకు ఉదయం నుండి అసెంబ్లీ పరిసరాల్లో నడి ఎండలో ధర్నా చేపట్టినా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయకపోగా అసెంబ్లీ, సచివాలయ కార్మికులను పనిలో నుండి తీసేస్తామంటూ బెదిరింపులకు దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. సిఐటియు ఎర్రజెండా అండతో రాష్ట్రంలో కార్మికులు సంఘటితమై అనేక సమస్యలు పరిష్కరించుకున్నారని అన్నారు. అసెంబ్లీ, సచివాలయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని రమాదేవి హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటి యు నాయకులు బి లక్ష్మణరావు ,ఎం భాగ్యరాజు, ఎం రవి పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో కిడ్నీ డే వేడుకలు

డయాలసిస్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి రజనీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న సెయింట్ జోసఫ్ ఆస్పత్రిలో నిర్వహించిన కిడ్నీ డే వేడుకలకు గురువారం మంత్రి విడదల రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత వైద్యం లక్ష్యంతో ప్రభుత్వాస్పత్రులను పూర్తి స్థాయిలో బలోపేతం చేశామని చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద రాష్ట్రంలోని 90 శాతానికిపైగా కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందుతోందని తెలిపారు. గ్రామగ్రామానా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించి ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని ఇంటి చెంతకే చేర్చి గొప్ప జగన్ అని పేర్కొన్నారు. ఏకకాలంలో ఏకంగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన తొలి ముఖ్యమంత్రి మన దేశ చరిత్రంలోనే జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరే అని తెలిపారు. ఇంత గొప్ప ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని డయాలసిస్ యూనిట్‌ను సందర్శించి ప్రసంశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాలి గిరి, కిడ్ని సెంటర్ నిర్వహాకులు వడ్లమాను రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహాన్



స్టార్టప్ ఐడియాస్‌పై మలినేనిలో అవగాహన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం ఐటి విభాగం విద్యార్థులకు హక్‌బోట్స్ ఆధ్వ ర్యంలో 'స్టార్ట్ అప్ ప్లానింగ్, లీగల్, ఎథికల్ స్టెప్స్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హక్‌బోట్స్ సిఇఒ ఎస్ఆర్‌కె మహాన్, స్టార్టప్ ఐడియాస్ నిపుణులు టి.ప్రసాద్ పాల్గొన్నారు. మలినేని సంస్థల అధినేత ఎం.పెరుమాళ్ల మాట్లాడుతూ కళాశాల నిర్వహించే ఇలాంటి ఇన్నోవేటివ్ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థినులు, వారి మెదడుకు మరింత పదునుపెట్టాలన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రొడక్ట్ ఇన్నోవేషన్స్, మ్యానిఫ్యాక్చర్ లెవల్, ఇన్వెస్ట్‌మెంట్ లెవల్ అంశాలపై విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డీన్ కిషోర్‌బాబు, డీన్ రమేష్‌బాబు, ఆర్ అండ్ డి డీన్ గౌతమి, ఐటిహెడ్ కె.సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ

రోప్ స్కిప్పింగ్‌కు రామాంజి నాయక్

ప్రజాశక్తి - నరసరావుపేట



భోపాల్‌లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ రోప్ స్విప్పింగ్‌కు నరసరావుపేట ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సర బిఎ విద్యార్థి బి. రామాంజి నాయక్ అర్హత సాధించాడు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సోము మల్లయ్య తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో సోమవారం ఎఎన్‌యు డిపార్టు మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎఎన్‌యుఐసి రోప్ స్కిప్పింగ్ సెలక్షన్స్‌లో రామాంజినాయక్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టీమ్ త్వరలో ఎల్ఎన్‌సిటి యూనివర్సిటీ భోపాల్ లో జరగనున్న అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోప్ స్కిప్పింగ్ లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామాంజి నాయక్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపిల వాయి విజయకుమార్, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బ రాయగుప్తా అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు మధుసూదన్‌రావు, సుధీర్ పాల్గొన్నారు.



విద్యార్థినులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న జి. రాఘవరావు

ఉన్నత పాఠశాలలో పరీక్షా సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

చదువుతోనే మంచి భవిష్యత్తు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులు 44 మందికి పరీక్ష సామాగ్రిని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో తేజ అకాడమీ డైరెక్టర్ దుర్గారావు పాల్గొన్నారు.

'ప్రజల కోసం సైనికుడిలా పనిచేస్తా'

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని, ప్రజల కోసం సైనికుడిలా పనిచేస్తానని అఖిల భారతీయ జనసంఘ్ పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థి నీరుమల్ల శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసేవ కోసం రాజకీయంగా తాను తొలి అడుగు వేశానని, కింద స్థాయి నుండి పడే బాధలను చూశానని వారందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. గురజాల నియోజకవర్గం ప్రజలు, యువత, రైతులు, వ్యాపారస్తులు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

పొట్టి శ్రీరాములుకు 'భారత రత్న' ప్రకటించాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అమరజీవి పొట్టి శ్రీరాములకు భారతరత్న ప్రక టించాలని సత్తెనపల్లి ఆర్యవైశ్య అఫిషియల్స్,ప్రొఫిషినల్స్ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు కోరారు. సత్తెనపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ మార్చి 16 వ తేదీ అమర జీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా ఆయనకు భారతరత్న గప్రకటించాలని అన్నారు. అంతేకాకుండా, నవంబర్ 1 వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు.

తాగునీరు కలుషితం

- కుడి కాలువ దగ్గర మోటార్ల మరమ్మతులు చేయించండి
- నీటిని సక్రమంగా ఫిల్టర్ చేయండి
- మాచర్ల ప్రజల విజ్ఞప్తి

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజలకు తాగునీటి సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మున్సిపల్ పాలక వర్గం, అధికారులకు పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రానుంది వేసవి కాలం అనే విషయాన్ని అధికారులు గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నారు. నాగార్జున సాగర్ కుడి కాలువ దగ్గర నుండి నేరుగా ఫిల్టర్ బెడ్స్‌కు నీటిని సరఫరా చేసే 20 హెచ్‌పి మోటార్లు రెండు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో, నేరుగా ఫిల్టర్ బెడ్స్‌కు నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో క్వారీ నుండి ఫిల్టర్ బెడ్స్‌కు నీరు తీసుకుని వాటిని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. సక్రమంగా నీటిని శుద్ధి చేయక పోవడంతో రంగు మారిన నీరు సర ఫరా అవుతోంది. ఈ నీటిని ప్రజలు తాగక పోయినప్పటికి ఇతర అవసరాలకు వాటిని వినియోగిస్తుంటారు. సరిగా శుద్ధిచేయని నీటిని వినియోగిస్తే అనారోగ్యం బారిన పడతామని ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి క్వారీని నింపుతూ, ప్రజలకు సరఫరా చేసే నీటిని సక్రమంగా ఫిల్టర్ చేయించి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు, కుడి కాలువ దగ్గర రెండు మోటార్లను మరమ్మతుల కోసం మూడు రోజుల క్రితం విజయవాడకు పంపినట్లు తెలిసింది. ఈ విషయమై ఎఇ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ రెండు మోటార్లుకు మరో 2 రోజులలో మరమ్మతు పనులు పూర్తి అవుతాయన్నారు. తమ దగ్గర ఆలమ్, బ్లీచింగ్, క్లోరిన్, కాఫర్‌సల్ఫేట్ తదితర నిల్వలు ఉన్నాయన్నారు.

నీటి ఫిల్టర్ అంశంలో పొరపాటు జరి గిందేమో తనిఖీ చేసి సరి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ డి. వెంకటదాసు మాట్లాడుతూ అవసర మైన నూతన మోటార్లు కొనుగోలుకు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు.



లబ్ధిదారులతో కలిసి మెగా చెక్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్ తదితరులు

'ఈబిసి నేస్తం'..33,368 మందికి రూ.50.05 కోట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో 33368 మంది ఈబిసి నేస్తం లబ్ది దారులకు రూ 5.05 కోట్ల నిధులను లబ్ది చేకూరిందని నిధులను బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ చెప్పారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి 'వైయస్ఆర్ ఈ బి సి నేస్తం' పథక కింద అర్హులైన మహిళా లబ్దిదారులకు ఆర్థిక సహా యాన్ని పంపిణీ చేసేందుకు నంద్యాల జిల్లా బన గాన పల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఈబిసి నేస్తం - 3వ విడత కార్యక్రమా నికి కలెక్టర్ శివశంకర్ , ఇతర అధికారులు కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, జిల్లా బిసి సంక్షేమ అధికారి తరుపున సుష్మ పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యత తెలుసుకోవాలి

ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కలెక్టర్ ఎల్.శివ శంకర్ అన్నారు. గురువారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని మీడియా పాయింట్ వద్ద ఓటు హక్కు విలువలు తెలుపుతూ ప్రచురించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సిబ్బందికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, రెవెన్యూ అధికారి వినాయకం, అటవీ శాఖ అధికారి రామచంద్రరావు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

'జాతిని బిజెపికి తాకట్టుపెట్టే నాయకులను నమ్మొద్దు'

ప్రజాశక్తి - నరసరావుపేట

గడచిన ఇరవై సంవత్సరాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం తాము చేయని పోరాటాలు, త్యాగాలు లేవని ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. స్థానిక స్థానిక షాదీఖానాలో గురువారం మాదిగ,ఉప కులాల చైతన్య సదస్సు నిర్వహించారు. ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గుండాల ఆనంద్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యా,ఉద్యోగ,రాజకీయ అవ కాశాల విషయంలో మాదిగలు వెనుక బడిపోయారని, జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేస్తే తమ జాతి ప్రజలు ముందుకు వెళ్తారని అన్నారు. ఆర్టికల్ 341 చట్ట సవరణ చేసుకొని వర్గీకరణ పొందవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, నాటి ఎమ్ఆర్‌పి స్ అధినాయకత్వం పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టసవరణ చేసు కోలేకపోవడంబాధాకరమైన విషయమన్నారు. తాము ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని కల్లబొల్లి మాటలు చెప్పే బిజెపి ప్రభుత్వం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ముందుకు కదల్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీలను, ముస్లిం మైనార్టీలను ఎంతో చిన్న చూపు చూసే ఈ బీజేపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కొంతమంది జాతి నాయకులు చెబుతున్నారని, మనువాదపు పంచన చేరి మోసం చేస్తున్నారని, జాతి మొత్తాన్ని తీసుకెళ్లి వాళ్ళకి తాకట్టు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. అలాంటి చిత్తశుద్ధి లేని నాయకులను మాదిగ ప్రజలు ఎన్నటికీ నమ్మబోరని స్పష్టం చేశారు. రాష్ట్ర విడిపోయాక ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల శాతం తక్కువగా ఉందని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్ఆర్‌పిఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దాసరి నాగేశ్వరరావు మాదిగ, రాష్ట్ర కో కన్వీనర్లు పొనుగంటి సాలెం రాజు మాదిగ, ఏటుకూరు విజయ్ కుమార్ మాదిగ,కందులు అం బేద్కర్ మాదిగ, కోటా సుబ్బయ్య మాదిగ, రెట్టి పోయిన ప్రసన్నకుమార్ మాదిగ, పల్నాడు జిల్లా కన్వీనర్ పేరు పోగు రామయ్య మాదిగ, జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ, పల్నాడు జిల్లా లీగల్ అధ్యక్షులు ఇసుకల నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉసురుపాటి బ్రహ్మయ్య

ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డు వద్ద ఛత్రపతి శివాజీ మహా రాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం విగ్రహ ఏర్పా టుకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా భవిష్యత్ తరాలవారు ఆ మహనీయుల గురించి తెలుసుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి హైమావతి, ఎల్లారావు పాల్గొన్నారు.

ఏడుసార్లు అవకాశమిచ్చిన అధినాయకత్వం

గురజాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



గురజాల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేం దుకు తనకు ఏడుసార్లు అవకాశం కల్పిం చిన అధినేత చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపు తున్నానని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం ప్రజలు తనను ఆశీ ర్వదించాలని కోరారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఈ నెల 17 నిర్వహించనున్న బహిరంగ సభకు గురజాల నియో జకవర్గం నుంచి 30 వేల మందికి పైగా హాజరు కావాలని అన్నారు.



పల్నాడు ప్రజలకు అందుబాటులోకి నర్సింగ్ విద్య

డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పల్నాడు ప్రాంత ప్రజలకు అందని ద్రాక్షలా ఉన్న నర్సింగ్ విద్యను డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అందించబోతున్నామని వైద్యులు లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం రాజుపాలెం మండలంలోని కొండమూడులో డాక్టర్ అంజిరెడ్డి విద్యా సంస్థ ఆధ్వర్యంలో అంజిరెడ్డి నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులు వైద్యులు విశ్వనాథరెడ్డి విజయలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తమ సం౹లో నర్సింగ్ విభాగం లో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని చెప్పారు. విద్యార్థులకు హాస్టల్ వసతి,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అంజిరెడ్డి విద్యా సంస్థల అధినేత సెల్ ఆంజనేయరెడ్డి, వైద్యులు సుస్మితరెడ్డి పాల్గొన్నారు.

'అయ్యగారు' సినిమా షూటింగ్



ప్రజాశక్తి-సత్తెనపల్లి: ఏంజల్స్ ప్రొడక్షన్స్, మూవీ మొఘల్ సంయుక్తంగా, అర్మాన్ మెరుగు దర్శ కత్వంలో తెరకెక్కనున్న చిత్రం 'అయ్యగారు' (పెళ్ళికి రెడీ) చిత్ర బృం దం నాగార్జుననగర్‌లో గురువారం సందడి చేశారు. నాగా ర్జున నగర్ ఆదరణ వృద్ధాశ్రమం దగ్గర ఉన్న శ్రీనివాసరెడ్డి హౌస్ లో కొన్ని సన్ని వేశాలను చిత్రీకరించారు. ప్రముఖ న్యాయవాది మర్రి వెం కట సుబ్బారెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేసి షూటింగ్ ప్రారంభించారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో సెకండ్ షెడ్యూల్ షుఊటింగ్ జరుగుతుందని చిత్ర దర్శకులు తెలిపారు.

నేడు పాక్షికంగా తాగునీటి సరఫరా



లీకులకు మరమ్మతు పనులు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-గుంటూరు : నగరంలో మెరుగైన త్రాగునీటి సరఫరా కోసం గుర్తించిన లీకుల మరమ్మతు పనులు గురువారం రాత్రికి పూర్తి అవుతాయని, శుక్రవారం ఉదయం పాక్షికంగా, సాయంత్రం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం నుండి ఇంజినీరింగ్ అధికారులు స్పెషల్ యాక్షన్ ప్లాన్ ద్వారా యుద్ధప్రాతిపదికన చేపట్టారని కమిషనర్ తెలిపారు. కావున నగర ప్రజలు సదరు అంశాన్ని గమనించి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, సహకరించాలని కోరారు.

ఆర్‌విఆర్‌కు డిఆర్‌డిఒ ప్రాజెక్ట్ నిధులు మంజూరు

ప్రజాశక్తి-గుంటూరు



ప్రొఫెసర్ రేణుకను అభినందిస్తున్న కరస్పాండెంట్, తదితరులు

భారత రక్షణ శాఖను సాంకేతికతతో శక్తివంతం చేయ టంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న డిఆర్‌డిఒ సంస్థకు తమ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో విభాగం తోడ్పాటు అందించేం దుకు నూతన ప్రాజెక్ట్ మంజూరు చేస్తూ నిధులు కేటాయించ టం గర్వకారణం అని కళా శాల అధ్యక్షులు డాక్టర్ రాయ పాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. లోలైట్, నైట్ లైట్లలో సిసి కెమెరాలలో చిత్రీకరణ అయ్యే వీడియోలను, వాటిని మార్చి నాణ్యతతో కూడిన స్పష్టమైన వీడియో దృశ్యాలను అందించే విధంగా ఆర్‌విఆర్ అండ్ జెసి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం ద్వారా పరిశోధన జరిపిన కళాశాల ఈసి విభాగ అధ్యాకురాలు డాక్టర్ రేణుకకు ప్రాజెక్ట్ అనుమతులు మంజూరు చేస్తూ రూ.9.5 లక్షల నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రేణుకను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

3, 4 తేదీల్లో జెకెసిలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మురళిమోహన్, తదితరులు

స్థానిక జెకెసి కాలేజిలో ఏప్రిల్ 3, 4 తేదీల్లో 'ఇంజినీరింగ్ టెక్నాలజీస్ ఇన్ కంప్యూటర్ సైన్స్' అనే అంశంపై నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నట్లు కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగే శ్వరరావు తెలియజేశారు. గురు వారం కాన్ఫరెన్స్ బ్రోచర్స్‌ను కళా శాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ జె.మురళీమోహన్ ఆవిష్కరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో పిజి విద్యా ర్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు, ఐటి నిపుణులు తమ నూతన ఆవిష్కరణలను వివ రిస్తారన్నారు. సైబర్ సెక్యూరిటీ, డీప్ లెర్నింగ్, బిగ్‌డేటా, అనలిటిక్స్, డేటా మైనింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అంశాలపై చర్చించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ కోర్సుల డైరెక్టర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పి.గోపిచంద్, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ వై.సురేష్ బాబు, కో కన్వీనర్ వై.వెంకటేశ్వరరావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ టి.బాలా నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షలు అందజేత



గీతాంజలి భర్త, కుమార్తెలకు బాండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి : సోషల్ మీడియా వేధింపులతో ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన గీతాంజలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.20లక్షల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గురువారం అందించారు. చిన్నారులు గొల్తి రిషిక, గొల్తి రిషిత పేరున రూ.10లక్షల చొప్పున డిపాజిట్ చేసిన పత్రాలను ఆమె భర్త బాలచంద్రకు ఎమ్మెల్యే అందించారు. అలాగే ఎన్‌ఆర్‌ఐ పంచ్ ప్రభాకర్ తరపున వైసిపి జిల్లా యువజన విభాగం నాయకులు కళ్ళం హరికృష్ణ రూ.2లక్షల నగదును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీతాంజలి మృతి బాధాకరమన్నారు. ప్రభుత్వ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని, సిఎం జగన్ ఆదేశాల మేరకు ఆర్థికసాయం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గీతాంజలి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి శరత్‌కు బెయిలు మంజూరు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వ అక్రమ కేసులపై న్యాయం గెలిచిందని, జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాలకు న్యాయ వ్యవస్థ చెక్ పెట్టిందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం జిఎస్‌టి కేసులో ప్రత్తిపాటి శరత్‌కు బెయిలు లభించడంపై ప్రత్తిపాటి పుల్లారావు స్పందించారు. జీఎస్టీకి సంబంధించి ప్రత్యేక చట్టం, వ్యవస్థ ఉ న్నాయని, అవేవీ పట్టించుకోకుండా శరత్ ను వైఎస్‌జగన్ కక్ష పూరితంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుని చట్టాలను కాపాడిందన్నారు. అవెక్సా కార్పొరేషన్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను పొందే సమయానికి శరత్ కంపెనీలో ప్రవేశించ లేదన్నారు. కేవలం 67 రో జులు మాత్రమే ఆ సంస్థలో డైరెక్టర్‌గా ఉన్నారని వివరించారు. జీఎస్టీ నేరాలకు సంబంధించి ప్రత్యేక చట్టం ఉందని, దానిని కాదని ఐపీసీ కింద పోలీసులు కేసు ఎలా నమోదు చేస్తారని పుల్లారావు ప్రశ్నించారు. శరత్ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సంపూర్ణ మద్దతు తెలిపారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. శరత్ విషయంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కోరిక ఫలించిదన్నారు.

21,687 మందికి ఈబిసి నేస్తం



లబ్ధిదారులకు మెగా చెక్కు అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలు సాధికారిత సాధించే లక్ష్యంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రారంభించిన కార్యక్రమం వైఎస్సార్ ఈబీసి నేస్తం పథకం అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం కింద ఆర్థిక సాయాన్ని నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి బటన్ నొక్కి నేరుగా లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర కష్ణబలిజ, పూసల కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ, రాష్ట్ర విభిన్నప్రతిభావంతుల సహాయక కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, బీసి కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయితో కలసి వీక్షించారు. అనం తరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 21,687 మంది లబ్ధిదారులకు 32,53,05,000 రూపాయలు లబ్ది చేకూరుతుందన్నారు. ఏటా రూ. 15వేల వంతున అందించే ఆర్థిక సహాయాన్ని వారు సొంత వ్యాపారాలు చేసుకొని వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా తోడ్పాటు అందిస్తుందన్నారు. అనంతరం లబ్దిదారులకు నమూనా చెక్కును అందించారు.కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, లబ్దిదారులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నకర సిఎఎను నిలిపివేయండి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి



నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

దేశంలోని ఒక వర్గం ప్రత్యేకంగా ముస్లింలపై కక్ష సాధింపు ధోరణికి తీసుకొచ్చిన సిఎఎను వెంటనే నిలుపుదల చేయాలని, భారత ప్రజలు దీన్ని అంగీకరించరని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం తాడేపల్లి పట్టణంలోని నులకపేట సుందరయ్య ప్రెస్ కాలనీలో సిఎఎకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటువంటి కుయుక్తులు పన్నుతుందన్నారు. ముఖ్యమంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవ డానికేనని విమర్శించారు. ప్రజలు అప్రమత్త ంగా ఉండి దీనిని తిప్పికొట్టాలన్నారు. ఎప్పుడో వచ్చి ఇక్కడ స్థిరపడిన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాల నుంచి వచ్చిన మైనార్టీలను గుర్తించము అని చెప్పడం ఫెడరల్ సూత్రానికే విరుద్ధమని చెప్పారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న బిజెపి నాయకుల నోటికి కళ్లెం వేయాలని, అవసరమైతే సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని అన్నారు. దేశంలో 14 శాతంగా ఉన్న ముస్లింల మెడపై సిఎఎ అనే కత్తి పెట్టి వికృత చేష్టలకు బిజెపి తెరదీసిందన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో కులమతాలకు అతీతంగా అందరూ వీరోచిత పోరాటం నిర్వహించారని చెప్పారు. అందులో ముస్లింల పాత్ర కూడా గణనీయంగా ఉందని వెల్లడించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్ర లేని బిజెపి బ్రిటీష్ వాళ్లకు క్షమాపణ కోరి బయటకు వచ్చిన నాటి ఆర్‌ఎస్‌ఎస్, నేటి బిజెపి నేతలు దేశ భక్తి గురించి మాట్లాడటం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. దేశంలో సిపిఎంతో పాటు కొన్ని పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు సిఎఎను అమలు జరపమని ప్రకటించి హీరోలుగా నిలిచారని కొనియాడారు. దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికైనా నోరువిప్పి హీరోలవుతారా, జీరోలవుతారా తేల్చుకోవాలని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో మతాన్ని జొప్పించకూడదని చెప్పారు. మతం వేరు, రాజకీయాలు వేరని స్పష్టం చేశారు. మతం వ్యక్తిగతమని చెబుతూ ఎవరికి నచ్చిన మతాన్ని వారు అవలంభించవచ్చని చెప్పారు. దేశాన్ని లౌకికరాజ్యంగా ఉంచుతారా మతఉన్మాద రాజ్యంగా తీర్చిదిద్దుతారా అని ప్రశ్నించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవం పేరుతో స్థాపించిన టిడిపి నేడు బిజెపి ముందు సాగిలపడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.కరుణాకరరావు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, వేముల దుర్గారావు, ఎ.శౌరిబర్తులం, కె.మేరి, తులసమ్మ, శాస్త్రి, ఎన్.దుర్గారావు, బి.గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రహదారులపై ప్రమాదాలు జరగకుండా బ్లాక్‌స్పాట్‌లు గుర్తించి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి అవసరమైన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అన్ని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా పోలీస్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. నల్లపాడు రహదారి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రత చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. కంకరగుంటర ఫ్లైఓవర్‌కు ఇరువైపుల రహదారులపై ప్రమాదాల నివారణకు నియమించిన కమిటీ సూచనలు మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. రహదారి ప్రమాదాల వివరాలను ఐరాడ్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.వెంకటరామిరెడ్డి, జిఎంసి ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంటీఎంసీ అదనపు కమిషనర్ ప్రకాష్, డీఎస్పీ వివి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంసిసి బృందాలకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కమిషనర్

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయటానికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు (ఎంసిసి) ప్రణాళికాబద్దంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోడ్ వచ్చిన తర్వాత ఆయా బృందాలు చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓలు ప్రదీప్ కుమార్, శేషన్న, మాస్టర్ ట్రైనీలు, ఎంసిసి విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లెయిమ్స్‌ను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి

గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాపై అందిన క్లైమ్స్‌ని యుద్ధప్రాతిపదికన పరిష్కారం చేయాలని, క్లైమ్స్ వారీగా బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులు పూర్తి భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాపై అందిన ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై సూపర్వైజరి అధికారులతో గురువారం కమిషనర్ చాంబర్ లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సూపర్వైజరి అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

టిడ్కో గృహాల్లో తాగునీరు అధ్వానం

ప్రజాశక్తి-తాడేపల్లి



కలుషిత నీటిని చూపుతున్న బాధితులు

పెనుమాక టిడ్కో గృహాల్లో ట్యాపుల ద్వారా వస్తున్న మంచినీరు కలుషిత మైందని స్థానికులు వాపో తున్నారు. వాంతులు, విరోచనాలు, జ్వరాలతో అల్లాడు తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంకులో పురుగులు, చెత్త చెదారంతో పాటు దుర్వాసనతో నీరు తాగలేక పోతున్నామని వాపోతున్నారు. ఇంత జరిగినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేక నీరు తాగిన చిన్నారులు, వృద్ధులు వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పిల్లలు బడులు మానేసి ఇళ్ల దగ్గరే ఉంటున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగు రైతు పార్లమెంట్ అధ్యక్షులు కళ్లం రాజశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, ఎ.కిరణ్, అక్బర్ తదితరలుఉ బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

కోల్డ్‌స్టోరేజ్ వద్ద పసుపు రైతుల నిరసన

ప్రజాశక్తి - దుగ్గిరాల



శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులు గురువారం సాయంత్రం కోల్డ్ స్టోరేజ్ యజమానితో రెండవ జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. ప్రస్తుత మార్కెట్ ధర కాకుండా అగ్ని ప్రమాదం జరిగిన రోజు ఉన్న మార్కెట్ ధర క్వింటాలు రూ11 వేల చొప్పున నష్టపోయిన రైతులకు ఇవ్వాలని రైతుల విజ్ఞప్తిని కోల్డ్‌స్టోరేజీ యాజమాన్యం నిరాకరించింది. పూర్తి స్థాయిలో సరుకు పెట్టినపుడు బీమా చేయని యాజమాన్యం కొద్దిమేర చేసిన బీమా సొమ్ము వరకే ఇస్తామనడంతో రైతులు అంగీకరించలేదు. గురువారం క్వింటా రూ.16400 రేటు పలికింది. మంగళవారం చర్చలు విఫలమైన అనంతరం గురువారం సాయంత్రం తిరిగి రెండోదాఫా చర్చలు జరుపుతామనడంతో వివిధ ప్రాంతాల నుండి రైతులు చేరుకున్నారు. కోల్డ్ స్టోరేజ్ బయట కూర్చుని నిరసన తెలిపారు. రైతుల తరపున నాగ వీర బసవయ్య, భాస్కర్ రెడ్డి, గద్దె శ్రీహరి ప్రతినిధులుగా వెళ్లి చర్చలు చెప్పారు. విఫలమైన అనంతరం తదుపరి కార్యాచరణ రైతు సంఘ నాయకులతో చర్చించి చేపడుతామన్నారు. కార్యక్రమంలో నష్టపోయిన రైతుల కమిటీ కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య కో కన్వీనర్ ఎం శివసాంబిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు రైతులు నాదెండ్ల చంద్రశేఖర రావు, లంకిరెడ్డి భాస్కర్ రెడ్డి, పేర్ని రవి, భీమవరపు రామిరెడ్డి, దేవ భక్తుని నాగ వీర బసవయ్య, సీతారామిరెడ్డి, గద్దె శ్రీహరి నాదెండ్ల సురేంద్ర జి నాగేశ్వరావు ఎం ప్రదీప్ రెడ్డి మల్లిపర్తి చంద్రశేఖర రావు వై హనుమన్ ప్రసాద్ గరికపాటి శ్రీహరి పాలడుగు శివకృష్ణ పాల్గొన్నారు.

మహానేత మార్క్సుకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సిద్ధాంతకర్త తత్వవేత్త కార్ల్ మార్క్సు 141 వర్ధంతి సభ మంగళగిరి సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అన్నా నినాదంతో నేటికీ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాలలో మారుమోగుతూనే ఉందని అన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి కమ్యూనిస్టు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.




నియామక పత్రం అందుకుంటున్న కోటేశ్వర రావు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జనరల్ సెక్రెటరీగా మెండెం కోటేశ్వరరావు

ప్రజాశక్తి - తుళ్లూరు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా రాజధాని ప్రాంతం తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామానికి చెందిన మెండెం కోటేశ్వరరావు నియమితు లయ్యారు.ఈ మేరకు విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు సాకే శంకర్ గురువారం అందజేశారు. కోటేశ్వరరావు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. తనను జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు కోటేశ్వరరావు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



4వ రోజుకు స్వర్ణకార సంఘం రిలే దీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజు గురువారం షరాఫ్ బజార్లో కొనసాగింది. ఈ దీక్షకు మద్దతుగా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ తమ సంఘీభావం తెలుపుతూ స్వర్ణకార కార్పొరేషన్ కోసం పారేపల్లి మహేష్ చేస్తున్న ఈ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు తమ మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు నిరవధిక దీక్షలు ప్రారంభించి స్వర్ణకారుల సమస్యలను పెడచెవిన పెడుతున్న ప్రభుత్వాన్ని తమ ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దీక్షా శిబి రాన్ని జనసేన నాయకులు తదితరులు మద్దతు తెలిపారు.

కాకాని శివాలయం పాలకమండలి సమావేశం

ప్రజాశక్తి - తెనాలి : పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం గురువారము ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అధ్యక్షతన జరిగింది. సమా వేశంలో ఆలయ అభివృద్ధి భక్తులకు కల్పించాల్సిన సౌక ర్యాలు, అదనపు గదుల నిర్మాణం వంటి అంశాలపై చర్చిం చినట్లు ఉపకమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాద్ తెలిపారు. అలాగే 2/2024 ఆలయ జమాకర్చుల నివేదిక ఆమోదం జరిగిందన్నారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు కొమ్మూరి శివరత్నాలు, కారంకి నాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమళ్ళ వెంకటరావు, చీడిపూడి అరుణ, పాలడుగు వేంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, ఎక్స్ఆఫీషియో సభ్యులు పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ స్థాయి శిబిరానికి కెఎల్‌యు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్ : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ స్థాయిలో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు గురువారం తెలిపారు. కేరళ రాష్ట్రంలోని కాసర్గడ్ జిల్లాలో గల సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళలో ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు జరుగు జాతీయ స్థాయి శిబిరానికి కేఎల్ యూనివర్సిటీ నుండి పది మంది విద్యార్థులు, ఒక ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంపికైనట్లు ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. సుమన్ పేర్కొన్నారు. కేరళలో వారం రోజులు పాటు జరిగే ఈ శిబిరంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి వివరించారు. వర్సిటి విసి డాక్టర్ జి. పార్థసారథి వర్మ తదితరులు విద్యార్థులను అభినంది ంచారు.

నేడు, రేపు కెఎల్‌యులో మహిళా దినోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహిళా దినోత్సవం వేడుకలను 15, 16 తేదీలలో వడ్డేశ్వరం లోని వర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి పార్థసారథి వర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉమెన్ డెవలప్మెంట్ సెల్ సభ్యులతో కలిసి మహిళా దినోత్సవం వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే యూనివర్సిటీ ప్రతి ఏడాది ఫ్రం ఫ్లేయర్ పేరుతో మహిళ దినోత్సవం రెండు రోజులపాటు అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు ఈ వేడుకలలో 150 రకాల టెక్నికల్, నాన్ టెక్నికల్ కార్యక్రమాలను జరుపనున్నట్లు తెలిపారు. వాటితో పాటు సాంస్కతిక పోటీలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కళాశాలలో చదివే బాలికలు మహిళలు ఈ వేడుకలలో పాల్గొనవలసినదిగా ఫెమ్ ఫ్లేర్ ఛైర్ పర్సన్ డాక్టర్ కె. రూత్ రమ్య కోరారు.

టిడిపి నాయకులు కాట్రగడ్డ మధుసూధన్ వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో ఉన్న హల్లెలూయ ప్రార్థన మందిర పునర్నిర్మాణానికి, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో, వడ్డేశ్వరం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు తన సొంత నిధులు రెండు లక్షల రూపాయలు, మహాసభల నిర్వహణకు మరో 1,50,000, ప్రార్థనా మందిరం పాస్టర్ శాంసన్ కు టిడిపి గ్రామ నాయకులు గురువారం ప్రార్థన మందిరం వద్ద అందజేశారు. అదేవిధంగా గాస్పల్ మినిస్ట్రీస్ చర్చి నిర్వాహ కులు ఐజక్వాల్ పాస్టర్ కు రెండు ఏసీలు కొనేం దుకు 76,000 లను టిడిపి నాయకులు అందజేశారు. కార్యక్ర మంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



ప్రచారంలో నాదెండ్ల మనోహర్, పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండూ అవసరం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో గురువారం టిడిపి, జనసేన ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు నాదెండ్ల మనోహర్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. పురపాలక సంఘ పరిధిలోని 4, 5 వార్డులలో నందులపేట కవిరాజాపార్కు నుంచి ప్రారంభమైన ప్రచారం గుమ్మడివారి బజారు, రెల్లికాలని, జండా చెట్టు బజారు, యడ్లపాటి వారి వీధి వరకూ సాగింది. రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావ్ ఇంటికి వెళ్ళి ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే వార్డులోని వంగవీటి మోహనరంగా, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమన్నారు. ప్రచారంలో ప్రజలు తాగునీరు, డ్రెయినేజ్, రోడ్ల వంటి అనేక సమస్యలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తెనాలి ప్రజలు కోరుకునే అభివృద్ధికి నాంది పలుకుతామన్నారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చామని, ఖచ్చితంగా దానికి కట్టుబడి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, నాయకులు దివ్వెల మధుబాబు, గుమ్మడి రమేష్, షేక్ నాసర్ అహ్మద్, టి.వెంకటరమణరావు, టి.హరిప్రసాద్, వై.అనిత, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జలీల్

మూడు రాజధానుల పేరుతో విద్వేషాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మూడు రాజధానుల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఎస్‌కె జలీల్ విమర్శించారు. తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏకైక రాజధానిగా అమరావతే ఉండాలని జలీల్ డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చూస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలు అటకెక్కించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్క మాట మాట్లాడటంలేదని మండిపడ్డారు. వైసిపి అభ్యర్థి లావణ్యకు కనీసం ప్రజా సమస్యలపై అవగాహన లేదని అటువంటి వారిని ఎన్నుకోవద్దని సూచించారు. ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని వైసిపి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సైదా, జి.రామారావు, కరీమున్నిసా, రిజ్వాన్, రఫీ, బాష, మస్తాన్, గబ్బర్, జానీ, బేగ్ తదితరులు పాల్గొన్నారు.



హలో కిడ్నీ యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గురువారం వరల్డ్ కిడ్నీ డేని పురస్కరించుకొని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ తో కలిసి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ రూపొంది ంచిన హలో కిడ్నీ యాప్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథు లుగా నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె విజయలక్ష్మి, ఎన్సీడీ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే శ్యామల, డీఎంహెచ్ఓ కే విజయలక్ష్మి యాప్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎన్యూహెచ్ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడే రోగులు కిడ్నీ వ్యాధి బారిన పడకుండా అరికట్టడానికి హలో కిడ్నీ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ద్వారా బీపీ, షుగర్ రోగులలో ఐదు సంవత్సరాల ముందే కిడ్నీ వ్యాధి డయాలసిస్‌కి వెళ్ళకుండా ప్రమాదాన్ని గుర్తించడం జరుగుతుం దన్నారు. యాప్ ద్వారా ప్రమాదాన్ని గుర్తించిన తర్వాత యాప్ లోనే ఏ మందులు వాడాలో చూపిస్తుందన్నారు. బీపీ, షుగర్ ఉన్న వారు కిడ్నీ టెస్టులు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ కన్సల్టెంట్ డాక్టర్ కె రాజ్ కుమార్, ఎన్నారై నెఫ్రాలజీ హెచ్ఓడీ డాక్టర్ కె వరప్రసాద్, హలో కిడ్నీ ఏఐ డైరెక్టర్ మద్దినేని రవి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

కమ్యునిటీ హాలుకు స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రక్కన దేవాంగుల సంక్షేమ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 9 సెంట్లు స్థలము కేటాయించి నందుకు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి లకు అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలియజేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమరావతి దేవాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకటరమణ మాట్లాడుతూ 30 ఏళ్ల నుండి మా దేవాంగులకు సభలో సమావేశాలు పెట్టుకోవడానికి భవనము లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని మేము విన్నవించుకునే వెంటనే మాకు స్థలము తో పాటు ఐదారు మాసములలో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తామని ఇటీవల శంకుస్థాపన చేశారని వారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. సమావేశంలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి అల్లక నమ శ్శివాయ, ఉపాధ్యక్షులు బొమ్మన శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.